

జగదేవ్‌పూర్ క్రీడా ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ, నాయకులు



దుబ్బాక టౌన్ : హరితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, కౌన్సిలర్లు



గజ్వేల్ : అహ్మదీపూర్‌లో మొక్క నాటి నీరు పోస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

# ఘనంగా హరితోత్సవం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో హరిత ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి విరివిగా మొక్కలు నాటడంతో పల్లెలు హరిత వనాలను సంతరించుకున్నాయన్నారు. పభుత్వం మంచి లక్ష్యంతో ముందుకు సాగుతున్నదని, ప్రతిఒక్కరూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొని దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

– గజ్వేల్/దుబ్బాక, జూన్ 19



వర్గల్ : మొక్క నాటి నీరు పోస్తున్న పీడీ కౌసల్యాదేవి



దౌల్తాబాద్ : తిర్మలాపూర్‌లో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవేందర్



మర్కూక్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ములుగు : నర్సంపల్లిలో మొక్కల పెంపకం ఆవశ్యకతను తెలుపుతూ ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు



గజ్వేల్ : శ్రీగిరిపల్లిలో మొక్క నాటి నీరు పోస్తున్న సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డి



రాయపోల్ పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ మౌనికారాజిరెడ్డి తదితరులు



దుబ్బాక : పద్మనాభునిపల్లిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్, టీచర్లు



తొగుట : మొక్క నాటుతున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి

## ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు

మిరుదొడ్డి, జూన్ 19 : సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని దేవాయాలు ఎంతో సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయని బీఆర్‌ఎస్ నాయకుడు గుండం రాజమహేందర్‌రెడ్డి అన్నారు. కొండాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషితో దూపదీప నైవేద్యానికి సోమవారం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ అండ్ టీ శిక్షణకు 51 మంది ఎంపిక

కోహెడ, జూన్ 19 : తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్అండ్‌టీ కంపెనీ సింగరాయ మండల సమాఖ్య సమక్షంలో సోమవారం యువత నుంచి ఐకేపీ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రిన్సిపల్ అల్కారు స్వామి మాట్లాడుతూ గ్రామీణ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్నదే సంస్థ లక్ష్యమన్నారు. మండలం నుంచి 51 మంది యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీపీఎం కరుణాకర్, ఏపీఎం తిరుపతి, సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి మంజుల, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీ

గజ్వేల్, జూన్ 19 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు నోటిఫికేషన్ జారీ అయినట్లు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం ఇన్‌చార్జి ఎం.భవానీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల ప్రవేశానికి 2023–24 విద్యాసంవత్సరానికి అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. ప్రవేశాలకు జూలై 31 చివరి తేదీగా నిర్ణయించారని, పూర్తి వివరాలకు 7382929738 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బీఆర్‌ఎస్వీ నియోజకవర్గం ఇన్‌చార్జి సురేశ్‌గౌడ్**

దుబ్బాక, జూన్ 19 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, బీఆర్‌ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్‌ఎస్వీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి పాపని సురేశ్‌గౌడ్, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాస్ అన్నారు. సోమవారం అక్బర్‌పేట–భూంపల్లి మండలం చిన్ననిజాంపేటలో బీఆర్‌ఎస్వీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చింతాకుల స్వామి, సోషల్ మీడియా అధ్యక్షులుగా శేర్ల విజయ్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడిగా సంగం రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానకాలంలో ఊసులు వచ్చినట్లుగా ఎన్నికలు వస్తున్నాయంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజల వద్దకు వస్తున్నారని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి గడపకూ ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందంటే అది సీఎం కేసీఆర్ చలువేనని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే పార్టీకి పట్టం కట్టాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు పరశురామ్, నాయకులు స్వామిగౌడ్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక : చిన్ననిజాంపేటలో బీఆర్‌ఎస్వై, సోషల్ మీడియా కమిటీ సభ్యులతో బీఆర్‌ఎస్ నాయకులు

## కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

గజ్వేల్, జూన్ 19 : మున్నూరు కాపు కార్పొరేషన్, మున్నూరు బంధును ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం గజ్వేల్ తహసీల్దార్, ఆర్డీవోలను సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు చంద నర్సింహులు, కౌన్సిలర్ బాలేశ్, కొండపోచమ్మ డైరెక్టర్ ఆర్‌కే శ్రీనివాస్, సభ్యులు కృష్ణ, వెంకటేశ్, శ్రీనివాస్, భిక్షపతి, రాజు, చందు, శ్రీను, వేణు, పరశురాములు తదితరులు ఉన్నారు.

## భక్తులకు అన్నదానం

రాయపోల్, జూన్ 19 : దౌల్తాబాద్ మండలం శేరుపలి బందారం గ్రామంలోని ర్యాగటమ్మ జాతరను పురస్కరించుకొని సోమవారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దౌల్తాబాద్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శేరుపల్లి బందారం, నర్సంపేట గ్రామాలకు చెందిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ నవీన్, సర్పంచులు ఫోరం దౌల్తాబాద్ మండల అధ్యక్షురాలు పూజితావెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దేవేందర్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు యాదవరెడ్డి, నాయకులు రవీందర్, సుధాకర్ పాల్గొన్నారు.